క్లుప్తంగా

20 నుంచి సత్యనారాయణుని బ్రహ్మోత్సవాలు



కావలి: పట్టణంలోని సత్యనారాయణస్వామి ఆలయంలో ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రికలను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఆయన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షుడు మామిడి రామకృష్ణ, తదితరులు శనివారం అందజేశారు.

పోలీసు పహారాలో మద్యం అమ్మకాలు



సీతారామపురం: ఎన్నికల నేపథ్యంలో వరుసగా ఆది, సోమవారాల్లో మద్యం దుకాణాలు మూతపడనుండడంతో మందుబాబులు పెద్ద ఎత్తున మద్యం కోసం శనివారం ఎగబడ్డారు. ఉదయాన్నే సీతారామపురంలోని మద్యం దుకాణం వద్దకు చేరుకుని గంటల తరబడి నిరీక్షించారు. తెరిచిన వెంటనే మద్యం కోసం ఎగబడ్డారు. ఈ క్రమంలో సిబ్బందితో కొందరు వాగ్వాదానికి దిగడంతో ఎస్సై అనూష బారికేడ్లు ఏర్పాటు చేయించి అమ్మకాలు సజావుగా జరిగేలా చూశారు. మధ్యాహ్న సమయానికే స్టాక్ పూర్తికావడంతో దుకాణాన్ని మూసివేశారు.

వైఎస్సార్‌సీపీదే విజయం

సీతారామపురం: ప్రస్తుత ఎన్నికలు పేదలు, పెత్తందారుల మధ్యన జరుగుతున్నాయని, ఈ యుద్ధంలో పేదల పక్షమైన వైఎస్సార్‌సీపీనే అంతిమంగా విజయం సాధిస్తుందని ఆ పార్టీ యువ నాయకుడు చింతంరెడ్డి లోకేష్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం బెడుసుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు వెంకటేశ్వరరెడ్డి, సతీష్, ఓబులేసు, వెంకటరెడ్డి, డేవిడ్, దుగ్గయ్య, మాజీ ఎంపీపీ అబ్రహాం, బాషా, బ్రహ్మయ్య, శ్రీను, అశోక్‌పాల్గొన్నారు.

జగన్‌తోనే భావితరాలకు భద్రత

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

కావలి: రాష్ట్రంలోని పేదల బతుకులు బాగుండాలన్నా, పేద పిల్లల భవిష్యత్‌కు భద్రతతో కూడిన భరోసా లభించాలన్నా జగన్‌మోహన్‌రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమం జగన్‌తోనే సాధ్యమని తెలిపారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి తమ పాలనలో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయమని ప్రజలను ధైర్యంగా అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనన్నారు. పేదలకు మంచి జరగాలన్నా, సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా లభించాలన్నా సోమవారం జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. చదువుతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మి వేల కోట్లు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి ఉన్నత చదువులను అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. చదువుతో పేదరికాన్ని జయించవచ్చనేందుకు తన జీవితమే నిదర్శనమన్నారు. తాను పూరి గుడిసెలోనే పుట్టానని, దీపం బుడ్డి, లాంతర్ల వెలుగులోనే చదువుకున్నానని వివరించారు. తన తండ్రి కష్టపడి తనను ఇంజినీరింగ్ చదివించడంతో ఇంజినీర్‌గా బెంగళూరులో స్థిరపడినట్లు వివరించారు. స్నేహితులతో కలిసి వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదిగినట్లు తెలిపారు. తనలాగా ఉన్నత చదువులకు ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో కావలికి వచ్చి ఇంజినీరింగ్ కళాశాలను నిర్మించి వేలాది మంది ఇంజినీర్లను తయారు చేస్తున్నానని వివరించారు. కావలిలో అహంకారానికి, సంస్కారానికి మధ్యే పోటీ జరుగుతోందన్నారు. పదేళ్లుగా ప్రజా జీవితంలో ప్రజల చెంతే ఉన్న తనకు, అక్రమ సంపాదనతో అహంకారపూరితంగా మాట్లాడుతూ గ్రామాల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్న టీడీపీ అభ్యర్థికి మధ్యన జరుగుతున్న పోటీలో ప్రజలు తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాగా కొత్తపల్లిలో ఎమ్మెల్యేకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ మంగళహారతులు పడుతూ స్వాగతం పలికారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి ఘన విజయం సాధించాలని ఆశీర్వదించారు.

ఎన్నికల ప్రచారానికి తెర



చివరి రోజు ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి తెరపడింది. కొద్దిరోజులుగా హోరెత్తించిన మైకులు శనివారం సాయంత్రం 6 గంటలతో మూగబోయాయి. ఈ నెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు 48 గంటల ముందే రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రచారాలను ఆపేశారు. మద్యం దుకాణాలకు ఎక్సైజ్ అధికారులు సీల్ వేశారు. 13న పోలింగ్ పూర్తయిన తర్వాతే దుకాణాలను తెరుస్తారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. నిర్దేశిత సమయంలోపు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ప్రతిఒక్కరికీ ఓటేసే అవకాశం కల్పిస్తారు. గత రెండ్రోజుల నుంచి ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు కొంత మేర ప్రచారాన్ని తగ్గించి తెరచాటు రాజకీయ వ్యవహారాలు నడుపుతున్నార. తమ పార్టీ నేతలతో సమావేశమవుతూ ఏ మండలంలో ఏ పార్టీకి బలం ఉంది...వాటిని తగ్గించేందుకు ఏ పోలింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టాలి.. మనం ఎక్కడ బలహీనంగా ఉన్నాం.. అక్కడ ఎలాంటి వ్యూహాలు అమలు చేయాలి అనే అంశాలపై చర్చలు జరుపుతున్నారు. పోలింగ్‌కు సంబంధించి ముందుగా ప్రణాళికలు తయారు చేసుకుంటున్నారు. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలు మండల పార్టీ కార్యాలయాల కేంద్రంగా నగదు, తాయిలాల పంపిణీ ద్వారా ఓటర్లను ప్రలోభపరుచుకునే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటి వరకు ప్రచారంలో బిజీబిజీగా గడిపిన రాజకీయ పార్టీలు పోలింగ్‌కు రెండ్రోజుల ముందు నుంచి వ్యూహప్రతివ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

వలస ఓటర్లపై వల

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ విజయం కోసం పార్టీ శ్రేణులతో కలిసి ప్రచండ ఎండను సైతం లెక్కచేయకుండా శ్రమపడ్డారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రతి ఓటును కీలకంగా అభ్యర్థులు భావిస్తున్నారు. ప్రతి ఓటును తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు వెనుకాడడం లేదు. ఏ ఒక్క ఓటు కూడా ప్రత్యర్థికి వెళ్లకుండా ఎరవేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రచారంలో నిమగ్నమైన అభ్యర్థులు వలస ఓటర్లపై దృష్టి పెడుతున్నారు. వారిని ఆకర్షించేందుకు నగదుతో పాటు ప్రయాణ చార్జీలు ఇస్తున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 25 వేల నుంచి 30 వేల వరకు వలస ఓటర్లు ఉన్నారు. వీరంతా ఎక్కువగా తెలంగాణలోని ఆర్మూరు, నిజామాబాద్, కామారెడ్డి, కోరుట్లతో పాటు బెంగళూరులో ఉంటున్నారు. వలస ఓటర్లు గెలుపోటములపై ప్రభావం చూపే అవకాశం ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన వైఎస్సార్‌సీపీ, టీడీపీ అభ్యర్థులు వారిపై దృష్టి సారించారు. తమకు అనుకూలంగా ఓట్లు పడతాయనుకున్న వారి జాబితాలను తయారుచేసి గ్రామస్థాయి నేతల ద్వారా వలస ఓటర్ల ఖాతాల్లోకి నగదుతో పాటు చార్జీలు జమచేస్తున్నారు. వారు ఎక్కువగా ఉన్న బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ఆర్మూరు, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక వాహనాలను సైతం ఏర్పాటు చేశారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి సమీప వైఎస్సార్‌సీపీ అభ్యర్థిపై కేవలం 3,400 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వలస ఓటర్లను భారీ సంఖ్యలో రప్పించుకోవడం, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎక్కువ మెజార్టీతో గెలుస్తామన్న ధీమాతో వారిని తీసుకురాకపోవడంతో ఓటమిపాలయ్యారు. ఈ దఫా ఎన్నికలు నువ్వా..నేనా అన్నట్లుగా సాగుతుండడంతో రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు వలస ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించి రప్పిస్తున్నాయి.

పేదల జీవితాలతో టీడీపీ చెలగాటం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీతారామపురం: పేదల జీవితాలతో టీడీపీ చెలగాటం ఆడుతోందని మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు విమర్శించారు. శనివారం వారు సీతారామపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీతో పొత్తును టీడీపీ ఆసరాగా చేసుకుని ఎన్నికల సంఘంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు అందాల్సిన నగదును అడ్డుకుందని ఆరోపించారు. 14 ఏళ్ల టీడీపీ పాలనలో చంద్రబాబు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుండడాన్ని జీర్ణించుకోలేక ఈసీకి ఫిర్యాదు చేయించి అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హైకోర్టు ఒక్కరోజు వ్యవధి ఇస్తే చివరికి దానిని కూడా నవతరం పార్టీ తరఫున అప్పీలు పిటిషన్ వేయించి అడ్డుకోవడం దారుణమన్నారు. పేదల వ్యతిరేకి అయిన చంద్రబాబుకు ప్రజలు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి టీడీపీని భూస్థాపితం చేయాలన్నారు. మాజీ ఎంపీపీ కల్లూరి జనార్దన్‌రెడ్డి, బాలాయపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గాజులపల్లి వేణుగోపాల్‌రెడ్డి, తిరుమలరెడ్డి, అబ్బిరెడ్డి, చిన్నాగంపల్లి, దేవిశెట్టిపల్లి మాజీ సర్పంచ్‌లు వెంకటరెడ్డి, సుధాకర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత పోలింగ్‌కు సహకరించండి



మాట్లాడుతున్న ఆర్వో రాజారమేష్‌ప్రేమ్‌కుమార్

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్ రాజారమేష్‌ప్రేమ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. ఎన్నికల ప్రచార గడువు శనివారం సాయంత్రం 6 గంటలతో ముగిసిందని చెప్పారు. పోలింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. సోమవారం పోలింగ్ సందర్భంగా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకునేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. అత్యంత సమస్యాత్మక కేంద్రాల పరిధిలో ప్రత్యేకంగా పోలీసు నిఘా ఉంచుతున్నామని చెప్పారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. ఎవరైనా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే ఎటువంటి నోటీసులు జారీ చేయకుండానే బైండోవర్ కేసులు నమోదు చేస్తామన్నారు. జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పోలింగ్ ఏజెంట్, ఇద్దరు రిలీవర్లను స్థానికులను మాత్రమే నియమించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని చెప్పారు. గుర్తింపు కార్డులు ఉంటేనే పోలింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు.

సమస్యాత్మక కేంద్రాలు ఇవే..


ఉదయగిరి నియోజకవర్గంలో 323 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 48 కేంద్రాలను అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు ఆర్వో తెలిపారు. అందులో సీతారామపురం మండలం దేవమ్మచెరువు, బసినేనిపల్లి, ఉదయగిరి మండలం బిజ్జంపల్లి, ఉదయగిరిలోని 45, 47, గానుగపెంటపల్లి, వరికుంటపాడు మండలం తోటలచెరువుపల్లి, తిమ్మారెడ్డిపల్లి, రామాపురం, గణేశ్వరపురం, దుత్తలూరు మండలం దుత్తలూరులోని ఆరు పోలింగ్ కేంద్రాలు, బోడవారిపల్లి, నర్రవాడ, ఏరుకొల్లు, నందిపాడు, వింజమూరు మండలం గోళ్లవారిపల్లి, వింజమూరులోని 161, 162, 163, 154, కొండాపురం మండలం వెలిగండ్ల, గుడవళ్లూరు, బీమవరప్పాడు, పెద్దఅన్నలూరు, జలదంకి మండలం అన్నవరం, చామదల, బ్రాహ్మణక్రాక, బీకేఅగ్రహారం పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



కొండాయపాళెంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయికులు

ఉదయగిరి: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు విజయసాయిరెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కొండాయపాళెం పంచాయతీలో పార్టీ మండలాధ్యక్షుడు జీ ఓబుల్‌రెడ్డి, జీ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గండిపాళెంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్య, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య ఆధ్వర్యంలో,అప్పసముద్రంలో మూలె వినయ్‌రెడ్డి, గోగుల వెంగళరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.



క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన పలువురు టీడీపీ నాయకులు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలోని మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఇంటి వద్ద శనివారం వాశిలికి చెందిన ఓరుగంటి శ్రీనివాసులు నాయుడు, ఆయన అనుచరులు సుమారు 40 మంది ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని కలిశారు. తాము వైఎస్సార్‌సీపీలో చేరుతామని తెలపడంతో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గిరినాయుడు, సొసైటీ మాజీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరును టాప్ టెన్‌లో నిలుపుతా

• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు : అభివృద్ధిలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే టాప్ టెన్‌లో ఒకటిగా నిలిచేలా తీర్చిదిద్దుతానని ఆత్మకూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఇంటి వద్ద శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రానున్నది తమ ప్రభుత్వమేనని, రానున్న మూడేళ్లలో హైలెవల్ కెనాల్ పనులు పూర్తి, ఏడాది వ్యవధిలో ఎంఎస్ఎంఈ పార్కులో 10 పరిశ్రమల ఏర్పాటు, ఓ భారీ పరిశ్రమ ఏర్పాటుతో 2 వేల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆత్మకూరు పట్టణాభివృద్ధి కోసం 'జనగ్రహ' సంస్థ వారి సలహాలు, సహకారంతో ఆత్మకూరును తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఏడీఎఫ్‌తో పాటు ప్రభుత్వ నిధులను అందిపుచ్చుకుని పనులు చేయిస్తామన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్యం, వెల్ఫేర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై దృష్టి సారించి అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు.

ఓటమి ఫ్రస్టేషన్‌లో ఆనం రామనారాయణరెడ్డి

ప్రతిపక్ష అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆయన టీడీపీ పాలనలో ఆత్మకూరుకు ఏమి చేశారని ప్రశ్నించారు. వాస్తవానికి హైలెవల్ కెనాల్ రూపకల్పనకు మాజీ ఎంపీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

మేకపాటి రాజమోహన్‌రెడ్డి, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయనకు డీపీఆర్‌లు అందజేసి నిర్మాణాలకు పచ్చజెండా ఊపేలా చేసిన విషయం ఆనం మరిచిపోయారా అని నిలదీశారు. కలెక్టర్ పరిశీలనలో కెనాల్ నిర్మాణంలో ఆనం చేసిన భూ కుంభకోణాలు కొన్ని వెలుగులోకి వచ్చాయన్నారు. సుమారు ఏడాది క్రితం ఆయనను టీడీపీ ఇన్‌చార్జిగా ప్రకటిస్తే తళుక్కుమని కనిపించి మాయమయ్యారని, కేవలం రెండు నెలల క్రితం విధిలేక ఆత్మకూరు వైపు వచ్చారని వ్యాఖ్యానించారు. కలెక్టర్ అనే మర్యాద లేకుండా వాడూ, వీడూ అని సంబోధించడం, చేజర్ల జెడ్పీటీసీని వ్యక్తిగతంగా విమర్శించడం, అనంతసాగరం మండలంలో ఓ సర్పంచ్‌ను అంతు చూస్తానని బెదిరించడం, కేవలం ఓడిపోతానన్న ఫ్రస్టేషన్‌లో ఆనం ఇలా ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశాడు. తనకు వ్యాపారాలు లేవని చెప్పుకునే ఆనం ప్రస్తుతం సంపాదించిన ఆస్తి ఎక్కడిది అని ప్రశ్నించారు. తమ కుటుంబానికి వ్యాపారాలు ఉన్నాయని, ఆ మేరకు ఆస్తులు సమకూరాయని తెలియజేశారు. దీనిపై తాను చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఐఏబీ సమావేశంలో ఆత్మకూరుకు ఎంత సాగునీరు కావాలో మాట్లాడానని, సీఎం ద్వారా మరికొంత అదనంగా సాగునీటిని ఇచ్చేలా చేశానని, దీంతో రైతులు సాఫీగా పంట పండించుకున్నట్లు తెలిపారు. సోమశిల జలాశయం ఆప్రాన్ దెబ్బతినడం, దేవాలయంలో కొంత భాగం దెబ్బతిన్న విషయం తెలిసిందేనని, వాటి పునర్నిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడంతో పాటు ఆలయ నిర్మాణానికి తన సొంత నిధులు రూ.50 లక్షలు ఇచ్చిన విషయం ఆనంకు తెలియదా అని ప్రశ్నించారు. రూ.250 కోట్ల విలువ గల తమ ఇంజినీరింగ్ కళాశాలను వ్యవసాయ యూనివర్సిటీ కోసం ప్రభుత్వానికి ఉచితంగా అందజేశామని, అదే క్రమంలో నవోదయ కళాశాల ఏర్పాటుకు 40 ఎకరాల భూమిని తమ కుటుంబం ద్వారా ఇచ్చినట్లు తెలిపారు. ఇలా ఆనం సొంతంగా ఒక్కపైసా అయినా పెట్టారా అని ప్రశ్నించారు. ఈ విషయాలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, తారక్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా బ్రహ్మరథం



ఆత్మకూరు ర్యాలీలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

• వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ విజయవంతం

ఆత్మకూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి శనివారం పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పలికారు. సుమారు 300 బైక్‌లు, కార్లతో ర్యాలీ చేపట్టారు. తొలుత నెల్లూరుపాళెం సెంటర్ నుంచి జైజగన్, జై మేకపాటి అనే నినాదాలతో ర్యాలీ పట్టణంలోకి ప్రవేశించగా ఆర్టీసీ డిపో వద్ద నుంచి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ప్రత్యేక వాహనంపై ర్యాలీలో సాగారు. ఎల్ఆర్‌పల్లి, జేఆర్‌పేట, హిల్‌రోడ్డు, మేదరవీధి, చావడి సెంటర్, సత్రం సెంటర్, మెయిన్ బజార్ మీదుగా మున్సిపల్ బస్టాండ్‌కు ఈ ర్యాలీ చేరుకుంది. దారి పొడవునా జగన్ నినాదాలతో మారుమోగింది. బస్టాండ్ సెంటర్‌లో అభిమానులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి దిష్టితీసే విధంగా గుమ్మడికాయలతో భారీ మాలతో స్వాగతం పలికారు. బుల్లితెర నటుడు రియాజ్ ఈ ర్యాలీలో పాల్గొని,



ర్యాలీలో బుల్లితెర నటుడు రియాజ్

కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. బస్టాండ్ సెంటర్‌లో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న చెప్పినట్లుగా మీ కుటుంబాలకు మేలు జరిగి ఉంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆశీర్వదించి తిరిగి ప్రభుత్వం ఏర్పడేలా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, బి.తారకనాథ్‌రెడ్డి, న్యాయవాది నందా ఓబులేసు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాతను ఆదరించండి



ఆత్మకూరు ఆరో వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

ఆత్మకూరు : అన్నివర్గాల ప్రజలకు మేలు చేసిన సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. ఆత్మకూరు పట్టణంలోని 5, 6 వార్డుల కౌన్సిలర్లు షేక్ మహబూబ్‌బాషా, నోటి విజయజ్యోతి ఆధ్వర్యంలో ఆయా వార్డుల పరిధిలోని శనివారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నోటి వినయ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంజూషా, 11వ వార్డు కౌన్సిలర్ గుడి సంధ్యా, కల్పనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా..

అనుమసముద్రంపేట : ఏఎస్‌పేట మండలం జమ్మవరం, కాకర్లపాడు ఎస్సీ కాలనీల్లో న్యాయవాది నందా ఓబులేసు ఆధ్వర్యంలో మేకపాటి విక్రమ్‌రెడ్డి, విజ



అనుమసముద్రంపేట : ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నేతలు

యసాయిరెడ్డిలకు మద్దతుగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో పేదల ఆర్థికాభివృద్ధికి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆంద్రా కాంతారావు, ఆత్మకూరు వెంకటేశ్వర్లు, ముప్పూరు వెంకటరమణయ్య, గంగపట్ల హజరత్తయ్య, నాయబ్ రసూల్, నోసిన శ్యామ్, లింగంగుంట శ్రీనివాసులు, చప్పిడి కుమార్, దమ్ము రవి, డి.వెంకటరమణ, ఎస్.హజరత్తయ్య, ఎస్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తరుణవాయి గ్రామంలో..

సంగం : మండలంలోని తరుణవాయి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు కాట్లూరు శేషారెడ్డి, ప్రవీణరెడ్డి, తిరుపతిరెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి



సంగం : ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డిని, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా విద్య, వైద్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు తుంగా ఇందూదర్‌రెడ్డి, బాలనాయుడు, కోటారెడ్డి, డేగా కృష్ణయ్య, మురళీ తదితరులు పాల్గొన్నారు.

దళితవాడల్లో..

ఆత్మకూరురూరల్ : మండలంలోని వాశిలి, నల్లపరెడ్డిపల్లి దళితవాడల్లో న్యాయవాది నందా



సంగం : మాట్లాడుతున్న ప్రవీణరెడ్డి



ఆత్మకూరురూరల్ : వాశిలి ఎస్సీకాలనీలో..

ఓబులేసు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి యర్రగుంట పెంచలయ్య శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రమా హరిబాబు, దళిత నాయకులు ఆంద్రా కాంతారావు, ఆత్మకూరు వెంకటేశ్వర్లు, నోసిన శ్యామ్, లింగంగుంట శ్రీనివాసులు, సి.కుమార్, డి.రవి, వెంకట రమణ, హజరత్తయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

• సీఐ రవినాయక్



సంగం : సంగం సర్కిల్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీఐ రవినాయక్ తెలిపారు. సంగంలోని ఆయన కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు అనుమతి లేదన్నారు. పోలింగ్ సిబ్బందికి, పోలీసులకు ఓటర్లు సహకరించాలని కోరారు. స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వాహనాల ఢీ

సోమశిల : అనంతసాగరం మండల పరిధిలోని జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో బుల్లితెర నటి పవిత్రకు ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పాతాళపల్లి– చిలకలమర్రి జాతీయ రహదారి మధ్యలో ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొన్నాయి. తిరుపతి నుంచి వస్తున్న కారు సోమశిలకు వెళ్తున్న బుల్లితెర నటి పవిత్ర కారు ఢీకొన్నాయి. రెండు వాహనాల ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. అయితే వాహనంలో ఉన్న ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో ఎవరికీ గాయాలు కాలేదు.



అటవీ సిబ్బందిపై దాడి

చేజర్ల: మండలంలోని ఆదూరుపల్లి అటవీ శాఖ చెక్‌పోస్ట్‌లో విధుల్లో ఉన్న సిబ్బందిపై కొందరు వ్యక్తులు పాల్పడిన ఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. స్థానికుల కథనం మేరకు.. నాగులవెలటూరుకు చెందిన ముగ్గురు వ్యక్తులు కారులో రాగా అటవీ శాఖ సిబ్బంది గేటు తీయడంలో ఆలస్యమైంది. దీంతో ఇద్దరు వ్యక్తులు కారులో నుంచి దిగి సిబ్బందిపై దాడి చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు అందింది.

